# విజయం

పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం /జూన్ 10 / 2023

https://vijayamdaily.com




# తెలంగాణలో బీఆర్ఎస్ ఖేల్ ఖతమ్..?

- తెలంగాణలో కషాయజెండా విజయం తథ్యం
- బీజేపీ గ్రాఫ్ ను దెబ్బతీసేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఓ సెక్షన్ మీడియా కుట్ర చేస్తున్నయ్
- మీడియా బ్రేకింగులు పట్టించుకోవద్దు... అమిత్ సభను సక్సెస్ చేసి సత్తా చూపండి
- ఖమ్మంలో బీఆర్ఎస్ నేతల ఆగడాలతో ప్రజలు విసిగిపోయారు
- బీఆర్ఎస్ బాధితుల సంఘం సమావేశం పెడితే స్టేడియం కూడా సరిపోదేమో
- ఉమ్మడి ఖమ్మం ప్రజలకు సీఎం ఇచ్చిన హామీలేవీ అమలు కాలేదు
- బీజేపీ సింహం...సింగిల్ గానే పోటీ చేయబోతున్నాం
- ఖమ్మం ప్రిపరేటరీ మీటింగ్ లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

"తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతమ్ దుకాణ్ బందే, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ యాడుంది? కాశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా దేశంలో ఎక్కడా ఆ పార్టీ లేదు.. జాకీ పెట్టి లేపినా కాంగ్రెస్ పార్టీ లేవదు.. కమ్యూనిస్టుల పనైపోయింది. సూది దబ్బడం పార్టీలని అవమానించిన కేసీఆర్ పంచనే చేరిన సిగ్గు, శరంలేని పార్టీల నేతలు కమ్యూనిస్టులు"అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పెరుగుతున్న బీజేపీ గ్రాఫ్ ను తగ్గించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలతోపాటు ఓ సెక్షన్ మీడియా కుట్ర చేస్తోందన్నారు. ఎవరెంత దుష్ప్రచారం చేసినా పట్టించుకోవద్దని కార్యకర్తలకు సూచించారు. బీజేపీ సింహంలాంటి పార్టీ అని, తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేసి అధికారాన్ని కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ పనైపోయింది.. జాకీ పెట్టి లేపినా కాంగ్రెస్ లేచే పరిస్థితి లేదు**




వివరాలు 06లో..

## సమయం ఆసన్నమైంది..

# ఇక కురుక్షేత్రమే

- బీఆర్ఎస్ పార్టీని రాష్ట్రం నుంచి తరిమేందుకు ప్రయత్నాలు
- ఏ నిర్ణయం తీసుకున్న బీఆర్ఎస్ ను కూల్చేసే నిర్ణయం తీసుకుంటాం
- నేను ఒక్కడ్నే కాదు.. నా కుటుంబం ఇదంత
- మాతో వచ్చేందుకు చాలా మంది సిద్దంగా ఉన్నారు
- వారందర్ని కలుపుకుని పనిచేస్తాం
- మరో నాలుగు రోజుల్లో అధికారికంగా ప్రకటన ఉంటుంది
- ముఖ్యకార్యకర్తల సమావేశంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన ప్రకటన

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

బీఆర్ఎస్‌ను బొంద పెట్టడానికి, మరో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు మంచి ప్రణాళికతో ముందుకు వస్తున్నామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం కన్వన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ లోనే అందరం కలిసి ప్రకటన చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుక్షేత్ర యుద్దానికి సిద్ధం అయ్యామని తెలిపారు.



వివరాలు 06లో..



## దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు..

### పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి రుణాలు అందాయి
### సీఎం కేసీఆర్ విజన్ చూస్తుంటే మాకే వణుకు వస్తోంది
### పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

(ఖమ్మంరూరల్/ఖమ్మం-విజయం న్యూస్)

దేశానికే ఆధర్శంగా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఇతర రాష్ట్రాల నుంచి విదేశాల నుంచి కూడా ఈ డబ్బుల పంపించవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నేడు పాలేరు నియోజకవర్గం లో నిర్వహించిన తెలంగాణ సంక్షేమ సంబరాలకు ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలని అన్నారు. 7లో..

## లక్ష మందితో ఖమ్మంలో అమిత్ షా బహిరంగ సభ

- సర్దార్ పటేల్, ఎస్ఆర్ అండ్ బీజీఎన్నార్ మైదానల పరిశీలన
- సువిశాలమైన ఎస్ఆర్ అండ్ బీజీఎన్నార్ మైదానంలో సభ నిర్వహణకే బండి సంజయ్ మొగ్గు
- కష్టాల్లో ఉన్న ఖమ్మం ప్రజలకు భరోసా కల్పించేందుకు 15న సభ నిర్వహిస్తున్నామన్న బండి సంజయ్
- సభను సక్సెస్ ద్వారా ఖమ్మంలో బీజేపీ దమ్మేంతో చూపిస్తామని వెల్లడి
- పిల్లలతో కలిసి ఫుట్ బాల్ ఆడిన బండి సంజయ్
- స్థానిక సునీల్ కేఫ్ లో కార్యకర్తలతో కలిసి ఛాయ్ సేవించిన బండి




(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఈనెల 15న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఖమ్మం వస్తున్న నేపథ్యంలో కనీవినీ ఎరగని రీతిలో భారీ బహిరంగ సభను నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ నిర్ణయించారు. అందులో భాగంగా 7లో..

విజయం
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 08
- అక్షర సమరానికి నాంది..
శనివారం /జూన్ 10 / 2023
https://vijayamdaily.com



## నిరుపేదల అభ్యున్నతే

# కేసీఆర్ లక్ష్యం..!

ఖమ్మం ప్రతినిధి, జూన్, 09(విజయం న్యూస్): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి గతంలో ఎన్నడూ లేని విధంగా పేద నిరుపేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేసి అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబురాల్లో భాగంగా ఖమ్మం నగరం దోరేపల్లి ఫంక్షన్ హాల్లో శుక్రవారం లబ్దిదారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని కార్యక్రమంలో మంత్రి ప్రభుత్వ ఉత్వర్వునెం.58, 59 క్రింద రఘునాధపాలెం మండలం 2, నగరపాలక సంస్థ పరిధి 28,30, 31, 32, 34, 46, 48 డివిజన్‌లకు చెందిన లబ్దిదారులకు 148 పట్టాలు, ఆసరా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ఇళ్ళు, ఇండ్ల స్థలాల పట్టాలను అందించడం జరిగిందన్నారు. 2 వేల మందికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందించడం జరిగిందన్నారు. గతంలో ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఏర్పర్చుకొని పట్టాలు లేని పరిస్థితి ఉండేదని,

➢ వివరాలు 05లో..

- ప్రతి పేదవాళ్లను దనికులను చేసేందుకు సంక్షేమ పథకాలు
- ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారు
- దేశస్థాయిలోనే తెలంగాణ సంక్షేమ పథకాలు బెస్ట్
- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- ఖమ్మంలో ఘనంగా సంక్షేమ సంబురం కార్యక్రమం..హాజరైన మంత్రి పువ్వాడ, కలెక్టర్

## కాంగ్రెస్ గూటికి

# కోరం..!

- విధివిధానాలు, కార్యచరణ పూర్తి
- శ్రీనివాస్ రెడ్డి తో పాటు వారం పది రోజుల్లో చేరిక
- హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు,కాంగ్రెస్ కార్యకర్తలు



(ఇల్లెందు-విజయంన్యూస్)
కాంగ్రెస్ గూటికి కోరం కనకయ్య చేరనున్నారు. అందుకు సం బంధించిన విధివిధానాలు ఖరా రు వారం పది రోజుల్లో చేరెందుకు రంగం సిద్ధం చేశారు. ఇల్లెందు కాంగ్రెస్ అభ్యర్థిగా కోరం కనకయ్య ప్రకటించను న్నారు. ఈ పరిణామం పట్ల నియోజవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ విశ్లేషకులు ఏకపక్ష విజయం తప్పదంటూ గోశిస్తున్నారు? ఈ నేపథ్యంపై విజయం ప్రత్యేక కథనం. కోరం కనకయ్య ఈ పేరు ఈనెల వాళ్లు నియోజవర్గంలో ఎవరూ లేరు. అక్క, చెల్లె, అన్న, తమ్ముడు,అంటూ సంబోధిస్తాడు.

మిగతా 2లో..



## తెలంగాణ ప్రజల్లో

# సంక్షేమ సంబురం

- సంక్షేమం అంటేనే తెలంగాణ అభివృద్ధి కార్యాక్రమాలకు గుమ్మం
- జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు
- మధిరలో ఘనంగా సంక్షేమ సంబురం కార్యక్రమం.. హాజరైన జడ్పీచైర్మన్, జిల్లా కలెక్టర్

➢ వివరాలు 02లో..

# నేను రైతు పక్షమే..

## ఆయిల్ ఫామ్ రైతులకు ఎంపీ నామ భరోసా

- సమస్యలపై కేంద్రంతో చర్చిస్తా
- హైదరాబాద్‌లో ఎంపీ నామ నాగేశ్వరరావు ను కలసి, ఆయిల్ ఫామ్ రైతుల సమస్యలపై చర్చించి, లేఖ అందజేసిన తెలంగాణా ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు

హైదరాబాద్ / ఖమ్మం, జూన్ 09(విజయం న్యూస్): గిట్టుబాటు ధరకు సంబంధించి తెలంగాణా ఆయిల్ ఫామ్ రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసికెళ్ళి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆయిల్ ఫామ్ రైతు ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. తెలంగాణా ఆయిల్ ఫామ్ రైతుల పక్షాన తెలంగాణా ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయిల్ ఫామ్ రైతు ప్రతినిధులు



హైదరాబాద్ లో ఎంపీ నామ నాగేశ్వరరావు ను కలసి, ఆయిల్ ఫామ్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, ఓ లేఖ అందజేశారు.

మిగతా 2లో..

# నేను రైతు పక్షమే..

**మొదటి పేజీ తరువాయి..**

వారు ఎదుర్కొంటున్న సమస్యలను సావదానంగా విన్న ఎంపీ వాటి పరిష్కారానికి ఇప్పటికే పలు విడతలుగా కేంద్రం దృష్టికి తీసికెళ్లడం జరిగిందని అన్నారు. మళ్లీ కేంద్రం తో మాట్లాడతానని చెప్పారు. ఉత్పత్తి వ్యయం ఇబ్బడి ముబ్బడిగా పెరిగి, గిట్టుబాటు ధర పడిపోవడంతో ఆయిల్ ఫామ్ రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని రైతు ప్రతినిధులు ఈ సందర్భంగా ఎంపీ నామ దృష్టికి తీసికెళ్లారు. అయితే తెలంగాణా ప్రభుత్వం రాష్ట్ర రైతులను ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు మంచి ప్రోత్సాహాన్నందిస్తూ రైతులకు మద్దతుగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

ఇదే సందర్భంలో ఆయిల్ పామ్, ఇతర నూనె గింజల రైతులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్న క్రూడ్ పామ్ ఆయిల్ ( సీపీవో ) యొక్క సుంకం రహిత దిగుమతి గురించి నామ దృష్టికి తీసు కొచ్చారు.ఎఫ్ఎఫ్బీ ధర 2022 మే నెలలో టన్నుకు రూ. 23,635/- తగ్గిందన్నారు. సెప్టెంబరు 2022 నాటికి రూ. 13,000/-కు ధరలు తగ్గిన ఫలితంగా తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. 2019-20లో 49 శాతం ఉన్న దిగుమతి సుంకాలు ఏప్రిల్ 2022 నాటికి జీరో చేయ బడ్డాయని, దీనికి తోడు ఎరువుల ధరలు భారీగా పెరగడంతో పాటు ధరలు భారీగా తగ్గినప్పటికీ దేశీయ రైతులను రక్షించడానికి ఎటువంటి దిగుమతి సుంకాలు విధించబడలేదని రైతు ప్రతినిధులు నామకు తెలిపారు. సీపీవో ధర కోసం దిగుమతి సుంకాన్ని కొనసాగించాలన్నారు.రూ. 1,20,000/- ద్వారా ఆయిల్ పామ్, ఇతర నూనెగింజల పంటల సాగు ఖర్చు కవర్ చేయబడుతుందని చెప్పారుదిగుమతి సుంకాలను నియంత్రించడానికి, దేశీయ రైతులను అనవసరమైన విదేశీ పోటీ నుండి రక్షించడానికి "డైనమిక్ ఇంపోర్ట్ డ్యూటీ మెకానిజం"ను రూపొందించేలా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని నామను కోరారు. ఆయిల్పామ్ పంటను ప్రవేశపెట్టిన సమయంలో లాభదాయకమైన ధరను అందజేస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చి, తర్వాత విస్మరించిందని అన్నారు. దీని వల్ల ఆయిల్ పామ్ రైతులు చాలా నిరాశ చెందుతున్నారని రైతు ప్రతినిధులు నామతో అన్నారు ఈ 32 సంవత్సరాలలో, ధర పడి పోయిన కారణంగా భారత దేశంలోని రైతులు 1,20,000 ఎకరాలకు పైగా ఆయిల్పామ్ తోటలను తొలగించారన్నారు. భారత దేశంలోని రైతులు ఇండో నేషియా, మలేషి యాలోని అటవీ తోటలతో పోటీ పడే పరిస్థితి లేదన్నారు. 2017 సంవత్స రంలో, ఆయిల్పామ్ రైతులు సీపీపీ కి ప్రాతినిధ్యం వహించి ఆయిల్పామ్ సాగు ఖర్చుకు సంబంధించి ఫ్రెష్ ఫ్రూట్ బంచెస్ (ఎఫ్ఎఫ్ బి) ప్రతి టన్ను కు 13,000 చెల్లించేలా అంగీకరించిం దన్నారు. కానీ ఇప్పుడు ఎరువులు, ఇతర ఇన్పుట్ ఖర్చులు 100 శాతం పైగా పెరిగాయని, ఎఫ్ఎఫ్ బి యొక్క ప్రతి టన్నుకు ఉత్పత్తి వ్యయం రూ. 19,000 లు దాకా పెరిగిందని చెప్పారు.అయితే కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఆచరణీయ ధర సూత్రంలో గింజల విలువను కలిగి ఉండదని, రైతుల వాటాల విషయంలో కూడా ఇబ్బందికర పరిస్థితులు గురించి, నామ దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు సంబంధించి కేంద్రం తీసు కొచ్చిన జీవో వల్ల తెలంగాణ రైతులకు తీవ్ర నష్ట దాయ కమని చెప్పి, తాము కేంద్రం ఇచ్చిన జీవోను వ్యతి రేకించినట్లు చెప్పారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్- ఆయిల్ పామ్ ( ఎన్ ఎంఇఓ - ఓపి) కింద 2021-22 మధ్య కాలంలో ఆమోదించ బడిన ప్రకారం, భారత ప్రభుత్వం ఇప్పుడు ఎఫ్ఎఫ్బి ధరను టన్ను రూ. 13,346 లుగా చేసిందని తెలిపారు. ఈ ధర 01.11. 2022 నుండి 31.10.2023 వరకు అమలులో ఉంటుంద న్నారు.అయితే కేంద్ర ప్రభు త్వంతో ఎంవోయూపై సంతకం చేసిన రాష్ట్రాలకు మాత్రమే ఈ వయ బిలిటీ ధర చెల్లింపు వర్తిస్తుంద వివరించారు.మన రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతులకు నష్టం వాటిల్లుతుండడంతో తెలంగాణా ప్రభుత్వం కేంద్రం తీసుకొచ్చిన ఈ ఫార్ములాను వ్యతిరేకించి, ఎంవోయూ కు అంగీకరించలేదని రైతు ప్రతినిధులు నామకు వివ రించారు. ఎంపీ నామను కలిసిన వారిలో రైతు నాయ కులు బండి భాస్కర్ తదిత రులు ఉన్నారు.

# కాంగ్రెస్ గూటికి కోరం..!

**మొదటి పేజీ తరువాయి..**

వృద్ధాప్యంలో ఉన్న వాళ్లను అమ్మ ,బాబాయ్, మామ,అంటూ పలకరిస్తాడు. చిన్న,పెద్ద తేడా లేకుండా అందర్నీ కలుపుకుంటూరు. గతంలో సొసైటీ సభ్యుడిగా, జడ్పిటిసిగా కాంగ్రెస్ తరపున పని చేశాడు. 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ కు పని చేస్తూ ప్రజల్లో మెలిగాడు. అనంతరపరిణామాలతో ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి నినాదంతో బయటికి వెళ్లారు. అనుకున్న నిధులు సాధించారు. ప్రజా నాయకుడు ప్రజల సేవకుడు మాజీ ఎంపీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తో ముందుకు నడిచారు .ఎవరు చనిపోయిన ,శు భకార్యం ఉన్న ఇద్దరు కలిసి పరామర్శించడం, తమ వంతు ఆర్థిక సహాయం చేయడం తో ప్రజలకు దగ్గరయ్యారు .పార్టీ ఏదైనా గాని కోరం గెలుపు తధ్యమని ప్రజలు చెప్పకనే చెప్పుకుంటున్నారు. ఇప్పటివరకు వ్యాప్తంగా 2000 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు .వధువుకు పట్టు వస్త్రాలు ఇవ్వడం ఆనవాయితీగా మారింది.

### ఇల్లెందు కాంగ్రెస్ కంచుకోట

ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ కంచుకోటగా మారింది. గత పర్యాయం జరిగిన ఎన్నికల్లో స్వల్ప తేడాతో కోరం ఓటమిపాలయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్కు 30 శాతం ఓట్ బ్యాంక్ నిలకడగా ఉంది. ఉమ్మడి జిల్లా స్థితిగతులు చూసి శ్రీనివాస్ రెడ్డి కోరం కనకయ్యలు కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తున్నారు .వారం పది రోజుల్లో చేరేందుకు విధివిధినాలు ఖరారు అయ్యాయి .ఈ నేపధ్యంలో శుక్రవారం శ్రీనివాస్ రెడ్డి తన అనుచరులతో సమావేశం అయ్యారు .అంత ఏకపక్షంగా కాంగ్రెస్ కి వెళ్దాం అంటూ తీర్మానం చేసినట్టు తెలుస్తుంది.

### ఏకపక్షం విజయం తప్పదు అంటున్న విశ్లేషకులు

కోరం కనకయ్య కాంగ్రెస్ గూటికి చేరితే విజయం ఏకపక్షం అంటూ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు .కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకు ఇల్లెందు నియోజకవర్గ వ్యాప్తంగా బలంగా ఉందని కుండబద్దలు కొడుతున్నారు. అంతేకాకుండా కోరం కనకయ్య కు స్వతహాగా సొంత ఓటు బ్యాంకు బలంగా ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బరిలోకి దిగితే విజయం ఏకపక్షం అని అంతా భావిస్తున్నారు.

# దివ్యాంగుల పెన్షన్ పెంపు పట్ల మంత్రి పువ్వాడ హర్షం..

## కేసీఆర్ దార్శనికతకు అద్దం పడుతుంది.

## వెయ్యి రూపాయల పెన్షన్ పెంపు గొప్ప నిర్ణయం.

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

దివ్యాంగులకు పింఛన్ల పెంపు నిర్ణయం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో దివ్యాంగులకు ప్రస్తుతం ప్రతి నెల ఇస్తున్న 3016 రూపాయల పెన్షన్ ను మరో వెయ్యి రూపాయలు పెంచడం గొప్ప నిర్ణయం అన్నారు. శారీరక వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భరోసాను కల్పిస్తున్నదని చెప్పారు. రాష్ట్రంలో అర్హులైన 5,16,890 మంది దివ్యాంగులకు ప్రతి నెలా రూ.3,016 చొప్పున పదేళ్లలో రూ.10310.36 కోట్ల రూపాయలను వారికి పింఛన్ల రూపంలో ఇప్పటి వరకు అందించడం జరుగుతుందని చెప్పారు. అయితే వచ్చే నెల నుంచి ప్రతీ దివ్యంగులకు రూ.4116 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పెన్షన్లు ఏ రాష్ట్రంలో కూడా ఇంత అద్భుతంగా అమలు కావడం లేదన్నారు. దివ్యాంగులు అందరితో సమానంగా ఎదగాలిఅన్నదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.

# తెలంగాణ ప్రజల్లో సంక్షేమ సంబురం



**మధిర/ ఖమ్మం జూన్,09(విజయంన్యూస్):**

తెలంగాణ రాష్ట్రం అంటే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు గుమ్మం వంటిదని, తెలంగాణ రాష్ట్రం ఆచరిస్తుంది. దేశం అనుసరిస్తుందని, పేద నిరుపేదల అవసరాలు, ఆవశ్యకతను ముందుగానే ఆలోచన చేసి వారి అవసరాల కనుగుణంగా ప్రణాళికబద్ధంగా కార్యక్రమాలను రూపొందించి అన్ని సామాజిక వర్గాలకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక చేయూత నందిస్తున్నారని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబురాల్లో మధిర నియోజకవర్గంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజుతో కలిసి వెనుకబడిన తరగతుల కుల, చేతి వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం రూ.1 లక్ష చెక్కులను 100 మంది లబ్ధిదారులకు కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు ఆడపిల్ల పెండ్లి చేయాలంటే అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉండేదని, అంతేకాకుండా బాల్య వివాహాలను చేసే వారని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కళ్యాణలక్ష్మీ/షాదిముబారక్ పథకం లబ్ది 1 లక్షా 116 రూపాయలు ఆర్థిక చేయూతనందించే కార్యక్రమంతో బాల్యవివాహాలను నిరోధించగలిగామని, తల్లిదండ్రుల్లో ఆలోచన పెరిగిందని, పథకం లబ్ది చేకూరలంటే అమ్మాయికి 18 సంవత్సరాల వయస్సు నిండిన తరువాతనే పెండ్లి చేయాలని ఆలోచిస్తున్నారని కలెక్టర్ అన్నారు. ఈరోజే 125మంది లబ్ధిదారులకు 12514500 విలువ గల చెక్కులను అందించడం జరుగుతుం దన్నారు. మధిర నియోజకవర్గ పరిధిలో 9 వేల కుటుంబాలకు లబ్ది చేకూరిందన్నారు. వయోవృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, బోదకాలు వ్యాధి బాధితులకు జిల్లాలో ప్రతి నెలా ఆసరా పింఛన్ల క్రింద 40 కోట్ల రూపాయలను చెల్లించడం జరుగుతుం దన్నారు. ప్రతి కుటుంబానికి లబ్ది చేకూర్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తూ కొత్త పథకాలకు శ్రీకారం చుట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొద్ది వ్యవధిలోనే ప్రభుత్వ స్థలాలను గుర్తించి పేద ప్రజలకు ఇంటి స్థలాలను అందించాలనే సంకల్పంతో ఈ రోజున వందల సంఖ్యలో పట్టాలు అందించడం జరుగుతుందన్నారు. వెనుకబడిన తరగతుల చేతివృత్తిపై ఆధార పడి ఉన్నారో వారికి ఆర్థిక చేయూతనందించడంతో అట్టి పెట్టుబడి సాయంతో వారు తమ వృత్తిలో నైపుణ్యతతో ఉత్పత్తి సామర్థ్యం పెంపొందించుకొని ఎక్కువ లాభాన్ని అర్జించడం జరుగుతుందనే ఉద్దేశ్యంతో రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వెనుకబడిన తరగతుల చేతివృత్తులపై ఆధార పడిన ప్రతి కుటుంబానికి పథకం లబ్ది చేకూర్చడం జరుగుతుందన్నారు. ప్రతి లబ్ధిదారుడు మీ సేవా కేంద్రంలో ఆన్లైన్లో దరఖాస్తు చేసే విధంగా ప్రజాప్రతినిధులు చొరవచూపాలన్నారు. జూన్%--%20 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. రజకులు వాషింగ్ మెషన్లు, డ్రై క్లీన్ పరికరాలకు, నాయిబ్రాహ్మణులకు మంచి సెలూన్ షాపు, ఎలక్ట్రానిక్ పరికరాలు సమకూర్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కె.చంద్రశేఖర్రావు ఎవ్వరూ ఊహించని విధంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేసి వాటిని విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను 21 రోజుల పాటు రూపకల్పన చేసి ప్రతిరోజు ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని 9 సంవత్సరాలు సాధించిన ప్రగతిని ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సంక్షేమ సంబురాల్లో భాగంగా పేదలకు లబ్ది చేకూర్చే విధంగా ఇంటి స్థలాలు, కళ్యాణలక్ష్మీ/షాదిముబారక్ చెక్కులు, కుల, చేతివృత్తిదారులకు ఆర్థిక సహాయం, ఆసరా పింఛన్లు అన్ని సామాజిక వర్గాలకు ఆర్థిక చేయూత నందించి వారి పురోభివృద్ధికి దోహదపడుతున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావు, అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ రాధిక గుప్తా, మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోకలత, కమీషనర్ రమాదేవి, మధిర నియోజక తహశీల్దార్లు, ఎంపి.డి.ఓలు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్లు. ఎం.పి.టి.సిలు, జడ్పీటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్థికంగా చేయూతనివ్వడమే ప్రభుత్వ లక్ష్యం..!

- కుల, చేతి వృత్తిదారులను బలోపేతం చేయడమే ప్రభుత్వ ధ్యేయం
- స్పష్టం చేసిన వైరా ఎమ్మెల్యే రాములు నాయక్
- వైరాలో ఘనంగా సంక్షేమ సంబరాల కార్యక్రమం.. హాజరైన వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, కలెక్టర్ వి.పి.గౌతమ్





**వైరా/ఖమ్మం జూన్,09(విజయంన్యూస్):** కుల, చేతి వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా చేయూత నందించి బలోపేతం చేస్తుందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబురాల్లో శుక్రవారం వైరా నియోజకవర్గంలో ఎన్.వి.ఎస్ గార్డెన్స్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు రాములు నాయక్‌తో కలిసి లబ్ధిదారులకు రూ.1 లక్ష చెక్కును పంపిణీ చేశారు. శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్రంలో పేదల అభ్యున్నతికి అవసరమైన పథకాలను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆ దిశగా సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఆడపిల్ల పెండ్లికి ఆర్థి సహాయంతో కళ్యాణలక్ష్మీ, అనారోగ్యంకు గురైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఆసరా పింఛన్లు, ఇంటి స్థలాలు పంపిణీ ద్వారా మరింత లబ్ధి చేకూరుస్తున్నారని అన్నారు. అన్ని సామాజిక వర్గాల వారికి లబ్ధి చేకూర్చడంతో పాటు కుల, చేతి వృత్తులపై ఆధార పడి జీవనం కొనసాగిస్తున్న వెనుకబడిన తరగతుల వారికి లక్ష రూపాయల ఆర్థిక చేయూతనందించి ఆసరాగా నిలుస్తున్నారని శాసనసభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును అందించడం జరుగుతుందని తెలిపారు. వెనుకబడిన తరగతులకు చెందిన కుల, చేత వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మీ పరిధిలోని మీ సేవా కేంద్రాల్లో ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు నేటి నుండి జూన్-20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు చేయాల్సింది ఒక్కటేనని కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము సమర్పించాల్సి ఉంటుందన్నారు. సర్టిఫికేట్‌లు లేని వారికొరకు ప్రత్యేకంగా తహశీల్దారు కార్యాలయాల్లో ఈ నెల 12 న స్పెషల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సర్టిఫికేట్లు అందించి అక్కడే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పంచడం జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు తెలియజేసి వారితో దరఖాస్తు ఆన్‌లైన్ చేయించాలన్నారు. దీనితోపాటు ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గతంలో ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ప్రయివేటు స్థలాలను కొనుగోలు చేసిన భూమిని ఇళ్ళు లేని పేదలకు పంపిణీ చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నేటి నుండి పంపిణీ చేయాల్సిందిగా ఆదేశాల మేరకు నేడు 100 మంది లబ్ధిదారులకు పట్టాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 58 ఎకరాలను 2 వేల మందికి ఇళ్ళ పట్టాలు అందించడం జరుగుతుందన్నారు. గొర్రెల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న గొల్ల, కురుమలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గాను మొదటి విడతలో 16 వేల మంది గొల్ల కురుమలకు గొర్రెలను అందించడం జరిగిందన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మరో 16 వేల మంది లబ్ధిదారులకు గొర్రెల లభ్యతను బట్టి వచ్చే మూడు నెలల్లో గొర్రెలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నేడు 10 మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం పేదలందరిని ఆర్థికంగా బలోపేతం చేసి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నదని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, మండలం స్పెషల్ ఆఫీసర్ జె.సత్యనారాయణ, బి సి వెల్ఫేర్ అధికారి జ్యోతి, తహసీల్దార్ అరుణ, ఎమ్ పి డి ఓ. శ్రీదేవి, మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు కొణిజర్ల తహసీల్దార్ సైదులు ,నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, ఎంపిటీసిలు, కౌన్సిలర్లు, రెవెన్యూ, వైద్య, మున్సిపల్ శాఖల అధికారులు, సిబ్బందిత తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఒకే ఒక్క సూపరిపాలకుడు కేసీఆర్

- విప్లవాత్మకమైన పథకాలతో అబ్బురపరిచే ప్రగతి
- అద్భుత పథకాలు - మిరాకిల్ పాలన
- యావత్ దేశం చూపు తెలంగాణా వైపే
- రానున్న ఎన్నికల్లో 10కి 10 సాధిస్తాం
- కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయం
- మరింత అభివృద్ధి కి కేసీఆర్ కు బాసటగా ఉందాం
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం, జూన్ 09(విజయంన్యూస్):** సీఎం కేసీఆర్ సుపరిపాలనకు పదేండ్ల తెలంగాణా ప్రగతే తార్కాణమని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం జరగనున్న సుపరిపాలనా దినోత్సవం సందర్భంగా ఎంపీ నామ శుక్రవారం ఇక్కడ పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. సంక్షేమ పథకాల రూపకల్పన –, అమలులో తెలంగాణా రాష్ట్రం దేశానికే రోల్ మాడల్ గా నిలిచిందన్నారు. కేంద్రం తెలంగాణా పథకాలను కాపీ కొట్టిందని అన్నారు. అభివృద్ధి లో దూసుకుపోతున్న తెలంగాణను చూసి పక్క రాష్ట్రాలు సైతం ఆశ్చర్యపోయి తెలంగాణా తరహా అభివృద్ధిని కోరుకుంటూ కేసీఆర్ నాయకత్వం వైపే చూస్తున్నాయని అన్నారు. పరిపాలనలో విప్లవాత్మమైన సంస్కరణలతో రోజుకో కొత్త పథకంతో ప్రజల అభిమానాన్ని చూర గొంటున్నారని అన్నారు. సంక్షేమంలో కేసీఆర్ బడుగు, బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తూ అభివృద్ధి ఫలాలు అందరికీ పంచుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రం ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు పేదల సంక్షేమానికి రూ.2.29లక్షల కోట్లకు పైగా నిధులను ఖర్చు చేయడం ఒక చరిత్ర అని అన్నారు.అన్న దాతల సంక్షేమానికి అగ్ర తాంబూలం ఇచ్చిన రైతుల పక్షపాతి కేసీఆర్ అన్నారు. రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ రైతు వేదికలు వంటి రైతు పథకాలు ప్రపంచంలోనే ఎక్కడా అమలు కావడం లేదన్నారు. రైతు బంధు తో కేసీఆర్ చరిత్ర సృష్టించారని కొనియాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో 65, 192 కోట్లను జమ చేయడం అద్భుతమని అన్నారు. ఇంతటి మిరాకిల్ ఎక్కడా లేదని ఎంపీ నామ స్పష్టం చేశారు. వృద్ధులు, అనాధాలు, మహిళలు, వికలాంగులు, చేతి కుల వృత్తి దారులు, బడుగు, బలహీన వర్గాలు, ఆసరా పెన్షన్లు, కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్, రైతు పథకాలు, గురుకుల విద్యాలయాలు, గొర్రెలు, బర్రెల పంపిణీ, దళిత బంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, తదితర విప్లవాత్మక పథకాలతో తెలంగాణా వెలుగొందు తున్నదని అన్నారు. తెలంగాణా ఆచరిస్తుంటే దేశం అనుసరిస్తుందని అన్నారు. కెసిఆర్ దార్శనికత్వంలో తెలంగాణా అభివృద్ధి బాటలో పరుగులు తీస్తుందని చెప్పారు. దేశానికి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ మాత్రమేనని , రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడమూ తధ్యమని నామ నాగేశ్వరరావు చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 కి 10 స్థానాలు బీఆర్ఎస్ పార్టీ కైవశం చేసుకుని సత్తా చాటుతుందని అన్నారు. 9 ఏండ్లలో జరిగిన అభివృద్ధికే ప్రజలు పట్టం కడతారని అన్నారు. దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని పాలించి, ప్రజల్ని కష్టాల పాలు చేసిన పార్టీలు ఎం చేశాయో ప్రజలకు తెలుసని అన్నారు.75 ఏళ్లలో జరగని అభివృద్ధిని కేవలం 9 ఏండ్లలోనే చేసి,



చూపించిన ఘనత ఒకే ఒక్కడు కేసీఆర్ కే దక్కుతుందని నామ అన్నారు. యావత్ దేశం తెలంగాణా వైపే చూస్తోందని, పండుగ వాతావరణంలో జరుగుతున్న దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో కేసీఆర్ కు కొండంత అండగా..మద్దతుగా ఉండి, మళ్లీ గెలిపించుకొని, మరింత అభివృద్ధి కి చేయూతనిద్దామని నామ నాగేశ్వరరావు ప్రజలకు పిలుపునిచ్చారు.

# కుల వృత్తులకు ఆర్థిక సాయం అందజేత గడువు పెంచాలి

- పీసీసీ సభ్యులు నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్
- కలెక్టర్ కార్యాలయంలో వినతి
- కార్యాలయంలో సిబ్బంది ఎవరూ లేకపోవడం విశేషం

(ఖమ్మం-విజయం న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వెనకబడిన తరగతులకు అందించే కుల వృత్తులకు ఆర్థిక సాయం గడువు తేదీని పొడిగించాలని పీసీసీ సభ్యులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ కోరారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడనికి వెళ్ళిన ఆయన కలెక్టర్ కార్యాలయంలో ఎవరూ లేకపోవడంతో కార్యాలయ సూపరిండెంట్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒక సమస్య పై మాట్లాడి రిప్రజెంటం ఇవ్వడానికి వస్తె కలెక్టర్, అదనపు కలెక్టర్, డీఆర్ఒ ఎవరూ అందుబాటులో లేకపోవడం చాలా దారుణం అని అన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో యావత్ ప్రభుత్వ యంత్రాంగం ప్రజా సమస్యలను వదిలేసి ఉత్సవాల పేరుతో కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. వెనక బడిన తరగతుల వారికి రుణ సాయం పొందేందుకు ధరఖాస్తు చేసుకోవడానికి తక్కువ సమయం ఇచ్చి ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరు లేకుండా ఉత్సవాలు చేయండి అని బయటికి పంపడం కేసీఆర్ మోస పూరిత ధోరణికి నిదర్శనమని అన్నారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పొందడానికి నెల రోజుల సమయం పడుతుందని ఎన్నికల కోసమే హుటా హుటిన ప్రకటన చేసి చేతులు దులుపుకోవాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగం కేసీఆర్ ప్రయివెట్ సైన్యం లా వ్యవహరిస్తుందని ప్రజా సమస్యలపై



దృష్టి పెట్టాలని అన్నారు. దరఖాస్తు గడువును పెంచి బిసిలందరికీ న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, పల్లెబోయిన భారతి చంద్రం, లకావత్ సైదులు నాయక్, నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఏలూరు రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్లమల సత్యంబాబు, గోపి తదితరులు పాల్గొన్నారు.



# చలో హైదరాబాద్ ధర్నాను జయప్రదం చేయండి

## ఎల్హెచ్‌పిఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్

**తల్లాడ జూన్09 (విజయం న్యూస్)**

చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద ధర్నాను గిరిజనప్రజలు మేధావులు ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని ఎల్ హెచ్‌పిఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో కల్లూరు మండల అధ్యక్షుడు బానోత్ నంద నాయక్ హనుమ తండా గ్రామంలో శుక్రవారం నాడు చలో హైదరాబాద్ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రజలను విచ్ఛిన్నం చేయడానికి సన్నాహం పన్నింది అందులో భాగంగానే 11 బీసీ కులాలను 35 లక్షల జనాభా షెడ్యూల్ తెగల్లో కలపడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి తన కుటిల ప్రయత్నానికి శ్రీకారం చుట్టింది ఈ కులాలను ఆర్థిక సామాజిక రాజకీయ వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెంది ఉన్నాయి. ఈ కులాలను ఎస్టీ జాబితాలు చేసినట్లయితే గిరిజన ప్రజల మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నది. అందుకే నంగారవేరి లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ టి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వ్యతిరేకించాలని తీర్మానించడం జరిగిందన్నారు . డిమాండ్ల సాధనకు జూన్ 20న చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల అధ్యక్షుడు బానోతు నంద నాయక్. భూపతి నాయక్ చందా నాయక్ కృష్ణా నాయక్.వంశీ నాయక్.బద్రిబాయి.శిరీష భాయి. చిలికి భాయి.ద్వాలి భాయి వాలీబాయి.భవాని భాయి.లలితా బాయి. అభిరాం నాయక్. తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో వైభవంగా జరిగిన చెరువు పండగ

**బతుకమ్మ,నృత్యాలతో ఆడిపాడిన మహిళలు**
**మహిళలతో కట్టమైసమ్మకు బోనాలు సమర్పణ**
**పల్లెముచ్చట్లతో పెద్దలు పులకింత**
**ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ దొడ్డ**

**తల్లాడ జూన్ 09 (విజయం న్యూస్)**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి మన ఊరు - మన చెరువు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు నేతృత్వంలో కొనసాగిన చెరువు పండగ ఊరేగింపులో మహిళలు బతుకమ్మ, బోనాలతో నృత్యాలు చేస్తూ ఆటలు ఆడి పాటలు పాడారు.జిల్లా పరిషత్ స్కూల్ నుండి చెరువు వరకు బతుకమ్మలను ఎత్తుకొని మహిళలు,చిన్నారులు, యువతీ యువకులు కేరింతలతో కోలాటం నృత్యాలతో డిజె సాంగ్స్ లతో పెద్దలు మరియు స్థానిక నాయకులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని చెరువు వద్దకు వెళ్లి ఊరూరా చెరువుల పండగను ఘనంగా చేపట్టారు.ఈ సందర్భంగా ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ,చెరువుల పూడిక, ఆయకట్టు స్థిరీకరణ,చెక్ డ్యాం లాంటి



కార్యక్రమాలు చేపట్టి పంటలు దిగుబడి పెరిగేందుకు భూసార పరీక్షలు,నేల స్థిరీకరణ తదితర సాంకేతిక పరిజ్ఞానాలతో పంట దిగుబడి పద్ధతులు తదితర కార్యక్రమాలను ప్రవేశపెట్టి రైతులను అన్ని విధాల ఆదుకున్నారని తెలిపారు. అత్యధిక మంది మహిళలతో బోనాలు చేసి చెరువు కట్టమీద ఉన్న కట్ట మైసమ్మ తల్లికి సమర్పించారు. అనంతరం గ్రామస్తులందరితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావుతో పాటు మాజీ సర్పంచ్ దొడ్డ నిర్మల,రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు ధుగ్గినేని సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు,తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు,నాయకులు మారెళ్ళ దేవేందర్ తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు పేరసాని నరసింహారావు దిరిశాల శ్రీనివాసరావు రాయపాటి నరసింహారావు దొడ్డ సాందీవులు గోన వేలాద్రి తాళ్లూరి బుల్లి రాములు పావురాల కిట్టయ్య,గొడ్ల కృష్ణయ్య, షేక్ హుస్సేన్ బేగ్, నాగు,జానీ,తాళ్లూరి సాంబ బతుకమ్మ సాంస్కృతిక సమైక్య సభ్యులు,మహిళా కోలాట బృంద సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



# గార్ల ఒడ్డులో అగ్నిప్రమాదం

**ఏన్కూరు. జూన్ 9 (విజయం న్యూస్)**

మండల పరిధిలోని గార్ల ఒడ్డు గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదం లో షెడ్లు కాలిపోయాయి.ఆ గ్రామానికి చెందిన నంద్యాల శ్రీను షెడ్లు అగ్నికి ఆహు తైనాయి. బాధితుడు నంద్యాల శ్రీను 2014లో పుట్టగొడుగుల పెంపకం కోసం ఎస్బిఐ బ్యాంకు ద్వారా రెండు లక్షల అప్పు తీసుకొని నాలుగు షెడ్లను నిర్మించాడు. ఆ షెడ్లు కొన్నేళ్ల నుండి ఖాళీగా ఉంటున్నాయి. శుక్రవారం ప్రమాదవసత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో 2 షెడ్లు కాలి బూడిదైనాయి. సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగింది. సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ భూక్య క్రాంతి బాలాజీ, కొత్తగూడెం అగ్నిమాపాధికారులకు సమాచారం తెలియజేశారు. దీనితో అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు.

# కలకలం సృష్టించిన ఏసీబీ దాడులు

**ఏన్కూరు. జూన్ 9 (విజయం న్యూస్)**



ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన ఏసీబీ దాడులు కలకలం సృష్టించాయి. ఓ రైతు వద్ద నుంచి మూడు వేల రూపాయల లంచం తీసుకుంటూ ఏకంగా తాసిల్దార్ ఏసీబీ అధికారులకు చిక్కడం చర్చనీయాంశమైంది.ఏన్కూరు తాసిల్దార్ కార్యాలయం అవినీతి నిలయంగా మారిందనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి.భూముల ఆన్లైన్, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ, వారసత్వ మార్పిడి తదితర వ్యవహారాల్లో పని జరగాలంటే ముడుపులు ముట్ట చెప్పాల్సిందేనని ఆరోపణలు వస్తున్నాయి. ముడుపులు ముట్ట చెపితేనే పనులు త్వరగా అవుతాయని,లేదంటే కార్యాలయం చుట్టూ తిరగాల్సిందేనని విమర్శలు వస్తున్నాయి. కులం సర్టిఫికెట్ల విషయాల్లో డబ్బులు వసూలు చేస్తున్నారని, మండలంలో మొరం తవ్వకాలు, అక్రమ తరలింపు వీరి కనుసన్నల్లోనే జరుగుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇక్కడి కార్యాలయంలో ప్రక్షాళన చేయాల్సిన అవసరంఎంతైనా ఉంది.

# వైరాలో ఘోర ప్రమాదం



- కారును ఢీకొట్టిన లారీ
- నుజ్జునుజ్జైన కారు.. కారులో ఇరుక్కున్న డ్రైవర్, ప్రయాణికులు
- ముగ్గురు మృతి, ఐదుగురికి గాయాలు
- చాలా కష్టంగా బయటకు తీసిన పోలీసులు
- క్షతగాత్రులను ఖమ్మం ఆసుపత్రికి తరలింపు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ రేహమాన్, సీఐ, ఎస్ఐలు





(వైరా/ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

చిన్నారికి అక్షరాభ్యాసం కోసం ఓ కుటుంబమంతా బాసర వెళ్లారు..సంతోషంగా గడిపారు.. చిన్నారికి అక్షరాభ్యాసం చేశారు.. తిరిగి ఇంటికి బయలుదేరారు.. మరో అరగంటలో తమ స్వగ్రామం చేరుకునే వారు.. ఇంతలో ఊహించని ప్రమాదం.. అక్షరాలు నేర్చేందుకు వచ్చిన కుటుంబం ఒక్క సారిగా చిన్నాభిన్నమైంది.. వారి యమపాసం లారీ రూపంలో వెంటాడింది.. పినపాక స్టేజీ వద్దకు రాగానే ఊహించని ప్రమాదానికి గురైయ్యారు.. కారు నుజ్జునుజ్జైంది.. కారులో బెలూన్స్ ఒపెన్ అయినప్పటికి మరణాన్ని అపలేరన్నట్లుగా మారింది.. అందరు కారులో ఇరుకున్నారు.. పోలీసుల శ్రమించి గాయపడిన వారిని బయటకు తీశారు.. ఈ ప్రమాదంలో తొలి అక్షరం రాసి, భావి భారత పౌరురాలు అవుతుందని అనుకున్న చిన్నారి అక్కడిక్కడే చనిపోయింది.. ఆమెతో పాటు ఆమె తల్లి, తాతా అక్కడిక్కడే చనిపోయారు. పాప తండ్రి తో పాటు కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడ్డారు.. క్షతగాత్రులను



చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు. సంఘటన సమాచారం అందుకున్న ఏసీపీ రెహమాన్, సీఐలు, ఎస్ఐలు హుటాహుటిన పినపాక స్టేజికి చేరుకున్నారు. సంఘటనను చూసి నిర్ఘంతమైయ్యారు. పాప చనిపోయిందని తెలుసుకున్న ఓ ముసలాయన ఆ పాపను ఎత్తుకుని రోదిస్తుండగా చూసేవారందరి కండ్లు చెమర్చినయ్. మహిళలు బోరుమన్నారు. ఈ విషాద సంఘటన శుక్రవారం వైరా మండలంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే..

కల్లూరు మండలం వాచా నాయక్ తండాకు చెందిన బానోత్ బాబు కుటుంబ సభ్యులతో తన మనవడు అక్షరాభ్యాసం కోసం బాసర సరస్వతి దేవి దేవాలయానికి కారులో వెళ్లారు. బాసరలో అక్షరాభ్యాసం చేసి చాలా సంతోషంగా గడిపారు. అనంతరం తిరుగు ప్రయాణం చేస్తున్నారు. మార్గమద్యంలోని ఖమ్మం నుంచి కల్లూరు మండలం వాత్యా నాయక్ తండా వెళుతున్న కారును తల్లాడవైపు నుంచి వైరా వస్తున్న లారీ అతివేగంగా ఢీకొనడంతో ఈ ఘోర ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో కారు నుజు నుజ్జయింది. కారులో ప్రయాణికులందరు ఇరుక్కపోయారు. బెలూన్స్ ఒపెన్ అయనప్పటికి ఫలితం లేకపోయింది. ప్రమాద తీవ్రత అలాంటి పరిస్థితిలో ఉంది. కాగా పోలీసులు, స్థానికుల సహాయం కారులో ఇరుకున్న వారిని బయటకు తీశారు. ఈ ప్రమాదంలో ఒకటిన్నర ఏళ్ల పాప బాణోత్ శ్రీవల్లి, పాప తల్లి బాణోత్ అంజలి (30), పాప తాత అజ్మీర రాంబాబు( 58) మృతి చెందారు. వీరితో పాటు ప్రయాణిస్తున్న బాణోత్ బాబు, బాణోత్ రాణి, బాణోత్ ప్రవీణ్, బాణోత్ స్వాతి, బాణోత్ కార్తికేయ కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే వైరా ఏసిపి రెహమాన్, సిఐ సురేష్, ఎస్ ఐ శాఖమూరి వీరప్రసాద్, తల్లాడ ఎస్సై సురేష్ సంఘటన స్థలానికి చేరుకుని క్షతగ్రాత్రులను ఖమ్మం తరలించి కేసు నమోదు చేశారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన వారు మృతి చెందడం ఆ గ్రామం శోకసముద్రంలోకి మునిగిపోయింది.

# నిరుపేదల అభ్యున్నతే కేసీఆర్ లక్ష్యం..!

**మొదటి పేజీ తరువాయి..**

స్థానిక కార్పోరేటర్లు, నగర మేయర్ సమన్వయంతో వాటికి కూడా పట్టాలు అందించడం జరిగిందన్నారు. దశాబ్ధి ఉత్సవాలు పూర్తయిన వెంటనే స్వంత స్థలం కలిగిన వారికి స్వంత ఇళ్లు నిర్మించుకునేందుకు 3 లక్షల రూపాయలను అందించే ప్రక్రియను త్వరలోనే రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో మరో 11 వందల మంది దళిత కుటుంబాలకు దళితబందు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రజకులు ఇస్త్రీ షాపులకు, నాయి బ్రాహ్మణులకు సెలూన్‌లకు 250 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కుల చేతి వృత్తులపై జీవనం సాగిస్తున్న వారికి ప్రభుత్వం రూ. 1 లక్ష ఆర్ధిక సహాయం అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. 1001 గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. బి.సి గురుకులాల్లో ఒక విద్యార్థిపై రూ.1 లక్ష 25 వేలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.



విపత్కర పరిస్థితుల్లో కూడా పేదల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రూ.100.90 కోట్లు కళ్యాణలక్ష్మీ/షాదిముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్ధిక సహకారం నిరంతరాయంగా కొనసాగించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడు, సామాన్యుడు ఆర్ధిక పరిపుష్టి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని, వారి అభివృద్ధి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు చిత్తశుద్ధి ఉందని, అందుకే ప్రజా సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు వారికోసం ఖర్చు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇంతకు ముందు 200/-లు, ఉన్న వృద్దాప్య పింఛన్‌ను 2016కు పెంచిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకే దక్కుతుందన్నారు. గొల్ల, కురుమలు ఆర్ధిక పరిపుష్టి సాధించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం గొర్రెల యూనిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందని రెండవ విడతలో రూ.6,085 కోట్లతో 3.38 లక్షల మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపినీ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం అందించిన గొర్రెల పంపిణీ పథకంతో గొల్ల కురుమలు రూ.8 వేల కోట్ల సంపద అర్జించారని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ జి.ఓ 58, 59 పథకం క్రింద ఎలాంటి ఆదెరువు లేని నిరుపదలు ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న వారికి ప్రభుత్వ వారి ఇంటిపై వారికి పూర్తి హక్కు కల్పించాలనే సంకల్పంతో ఖమ్మం నగరంలో ఇప్పటి వరకు 2 వేల 500 మంది పేదలకు పైగా పెద్ద ఎత్తున పట్టాలను అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, పశుసంవర్ధక శాఖ జెడి.వేణుమనోహార్, బి.సి వెల్ఫేర్ అధికారి జ్యోతి, కార్పోరేటర్‌లు పగడాల నాగరాజు, శ్రీ విద్యా, కర్నాటి కృష్ణ, రాంమోహన్‌రావు, శ్రీకాంత్, శ్రీదేవి, వెంకటేశ్వర్లు, జ్యోతి రెడ్డి, హుస్సేన్, శ్రీనివాస్, లక్ష్మి, గోవిందమ్మా, ఉమారాణి, కమల, రోజలిన, విజయనిర్మల, సరస్వతి, వైశ్నవి, రోషిని, కరుణ, రమ, లక్ష్మి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సిఎం కేసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం..

**(ఖమ్మం-విజయం న్యూస్)**

కుల, చేతి వృత్తుల పై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో వారికి రూ.లక్ష ఇవ్వాలని తలచి నేటి నుండి అమలు జరిపిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ చిత్రపటానికి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలసి కుమ్మర సంఘం అధ్వర్యంలో క్షీరభిషేకం చేశారు. రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నగరంలోని దరిపల్లి ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఉత్సవాల్లో కేసీఅర్ కి క్షీరాభిషేకం నిర్వహించారు. అనాదిగా తమ ఆత్మగౌరవానికి ప్రతీకలుగా ఉన్న వివిధ కుల వృత్తులను తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహించడమే కాకుండా నేడు రూ.లక్ష మంజూరు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కుల వృత్తులనే జీవనాధారం చేసుకుని జీవిస్తున్న లక్షలాది మంది కుటుంబాలు సిఎం కేసీఅర్ గారికి, తెలంగాణ ప్రభుత్వంకు ఆజన్మంతం రుణ పడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో కుమ్మర సంఘం రాష్ట్ర కార్యదర్శి దరిపల్లి శ్రీనివాస్, ఖమ్మం కార్పొరేషన్ సంఘం అధ్యక్షులు తొర్లికోండ నర్సింహారావు, ఎంబీసీ రాష్ట్ర కో-కన్వీనర్ షేక్ షకీన, వృత్తి దారుల సంఘం కన్వీనర్ ఇజ్జగిరి బాబు, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో బీఆర్ఎస్ ఖేల్ ఖతమ్

(మొదటిపేజీ తరువాయి..)

బండి సంజయ్ అధ్యక్షతన ఈరోజు పట్టణంలోని వాసిరెడ్డి ఫంక్షన్ హాలులో ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, జిల్లాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బండి సంజయ్ తోపాటు పార్టీ తమిళనాడు సహ ఇంఛార్జీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు, మాజీమంత్రి విజయరామారావు, మాజీ ఎమ్మెల్యేలు సంకినేని వెంకటేశ్వరరావు, ఎం.ధర్మారావు, కొండేటి శ్రీధర్, కుంజా సత్యవతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, దుగ్యాల ప్రదీప్ కుమార్ తోపాటు వివిధ జిల్లాల అధ్యక్షులు గల్లా సత్యానారాయణ, కోనేరు చిన్ని, బొబ్బ భాగ్యారెడ్డి, రామచంద్రారెడ్డి, రావు పద్మ, కంకణాల శ్రీధర్ రెడ్డి, అధికార ప్రతినిధులు రాకేశ్ రెడ్డి, పాల్వాయి రజనీతోపాటు రాష్ట్ర నాయకులు గీతామూర్తి, కొండపల్లి శ్రీధర్ రెడ్డి, కడగంచి రమేశ్, విద్యా సాగర్ రెడ్డి, ఉప్పల శారద తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ సర్దార్ పటేల్ గ్రౌండ్ కు అభినవ సర్దార్ పటేల్ రాబోతున్నడు...ఖమ్మంలో బీజేపీ సత్తా ఏందో "నిరుద్యోగ మార్చ్" ద్వారా చూపించాం. రేపు అమిత్ షా సభను సక్సెస్ చేసి మరోసారి దమ్ము చూపిద్దాం.కమ్యూనిస్టు పార్టీలు కాలగర్భంలో కలిసిపోయారు. ఆ పార్టీలను సూది దబ్బడం పార్టీలని అవమానించిన కేసీఆర్ పంచనే కమ్యూనిస్టులు చేరారంటే వాళ్లకు సిగ్గు శరం లేదని అర్థమైతోంది. తెలంగాణలో అసలు కాంగ్రెస్ పార్టీ యాడుంది? కాశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా దేశంలో ఎక్కడా ఆ పార్టీ లేదు.. జాకీ పెట్టి లేపినా కాంగ్రెస్ పార్టీ లేవదు.. అన్ని ఉప ఎన్నికల్లో ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదు.. ఏదీ చేతగాని నపుంసకుడు పెళ్లి చేసుకుంటే ఏమైతది... కాంగ్రెస్ పరిస్థితి కూడా అట్లనే ఉంది. బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ, ఓ సెక్షన్ మీడియా బీజేపీ గ్రాఫ్ ను దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నయ్. కర్నాటక ఫలితాలను బూచీగా చూపి బీజేపీ పనైపోయిందని దుష్ప్రచారం చేస్తోంది. బీజేపీ కార్యకర్తలెవరూ పట్టించుకోవద్దు. రాబోయేది బీజేపీ ప్రభుత్వమే. ఖమ్మంలో నిరుద్యోగ మార్చ్ సక్సెస్ తో కేసీఆర్ కళ్లు బైర్లు కమ్మినయ్. మళ్లీ 15న అమిత్ షా వస్తున్నారని తెలుసుకుని కేసీఆర్ కు చెమటలు పడుతున్నయ్. ఇక్కడ అమిత్ షా సభ సక్సెస్ అయిన తరువాత అవసరమైతే ప్రధాని మోదీగారి సభను కొత్తగూడెంలో ఏర్పాటు చేస్తాం. అందుకోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి. ఖమ్మం జిల్లాలో కూడా 70 శాతం పోలింగ్ బూత్ కమిటీలను పూర్తి చేశాం. తెలంగాణలో రాబోయేది కాషాయ రాజ్యమే. గడీల రాజ్యాన్ని తరిమితరిమి కొట్టడానికి ఇంకా 5 నెలలే టైముంది. గతంలో బీజేపీని ఉరికించి కొడతామన్న నేతలకు మన సత్తా తెలిసి నోరు మూసుకున్నరు. ఎక్కడ చూసినా జనం బీజేపీ పేరే ఉచ్చరిస్తున్నరు. ఆ పార్టీ జోలికి పోతే ప్రజలే తిరగబడతారనే భయం బీఆర్ఎస్ నాయకులకు పట్టుకుంది. కొట్లాట గురించి మాట్లాడే బీఆర్ఎస్ నేతలు ఈ జిల్లాలో ఎంతమందికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారో సమాధానం చెప్పాలి. ఈ జిల్లా బీఆర్ఎస్ నేతలకు దమ్ముంటే కేసీఆర్ పై ఒత్తిడి తెచ్చి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయించాలి. ఈ జిల్లాలో బీఆర్ఎస్ నేతల అరాచకాలకు అంతులేదు. బీఆర్ఎస్ బాధితుల సంఘం సమావేశం పెడితే... సర్దార్ పటేల్ స్టేడియం కూడా సరిపోదు... బీఆర్ఎస్ మీద అంత కసితో ఉన్నారు..కొంత మంది పోలీసులు బీఆర్ఎస్ కు తలొగ్గి బీజేపీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు. మీరు బెదిరిస్తే భయపడే కార్యకర్తలు బీజేపీలో లేరు. ఖమ్మం జిల్లాలో నేతల ఆగడాలకు బలైపోయిన సాయి గణేష్ త్యాగాలను వృధా పోనీయ్యం. తప్పకుండా బీఆర్ఎస్ సంగతి చూస్తాం. అందులో భాగంగా ఈనెల 15న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి. మహజన్ సంపర్క్ అభియాన్ పేరుతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ 9 ఏళ్ల పాలనా ఫలితాలపై ఇంటింటికీ తీసుకెళ్లాలి. తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. బీజేపీవైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటివరకు అన్ని పార్టీలకు అవకాశమిచ్చిన ప్రజలు ఈసారి బీజేపీకి అధికారమిచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. సీఎంసహా మంత్రులు జిల్లాల్లో పర్యటించాలంటే బీజేపీ కార్యకర్తలను చూసి భయపడే పరిస్థితి ఏర్పడింది. అందుకే ముందస్తుగా అరెస్ట్ లు చేస్తున్నారు. పోడు భూములు, 317 జీవో, రైతు, నిరుద్యోగుల సమస్యలపై పోరాటాలు చేసి జైలుకు వెళ్లిన పార్టీ బీజేపీ. బీఆర్ఎస్ నేతల ఆగడాలు ప్రజలు భరించలేకపోతున్నారు. ఇక్కడి ప్రజలకు ఇచ్చిన హామీలేవీ అమలు చేయడం లేదు. సీఎం ఇటీవల ఉమ్మడి ఖమ్మం జిల్లాకు వచ్చి ఇచ్చిన హామీలొక్కటీ అమలు కాలే. భద్రాచలం రామాలయం అభివృద్ధికి కేసీఆర్ ఇస్తామన్న 100 కోట్లు నిధులు ఇవ్వలేదు. వరదలప్పుడు కరకట్ట నిర్మాణానికి 1000 కోట్లు ఇస్తాన్న హామీ అమలు కాలేదు. నిర్వాసితులకు ఇళ్ల నిర్మాణం జరగలేదు. కరసేవకుల త్యాగాలు వృధా కాకూడదని రామజన్మ భూమి నిర్మిస్తున్న ఘనత ప్రధాని మోదీదైతే... భద్రాచలం సీతారాముడి కళ్యాణానికి తలంబ్రాలు కూడా తీసుకెళ్లని చరిత్ర కేసీఆర్ ది. ఎవరు నిజమైన రామభక్తులో చెప్పాలి. నరేంద్రమోదీ నాయకత్వంలో బీజేపీ తెలంగాణలో సింగిల్ గా పోటీ చేస్తాం. గెలిచి సింగిల్ గానే అధికారాన్ని కైవసం చేసుకుంటాం. మీడియాలో బ్రేకింగుల పేరిట జరుగుతున్న షేకింగులను పట్టించుకోవద్దు. అందరూ కష్టపడి ఇష్టపడి పనిచేసి కాషాయ రాజ్య స్థాపనకు కృషి చేయాలి. అందులో భాగంగా 15న జరిగే సభను విజయవంతం చేయాలి. ఖమ్మంలో బీజేపీ ఎక్కడిది? సభ సక్సెస్ అయితదా? అని చాలామంది అంటున్నారు. ఇది మీకు అవమానకరం. మీ దమ్మేందో చూపించే రోజు రాబోతోంది. ఎవడన్నా బీజేపీ ఖమ్మంలో లేదని చెబుతోంది. నిరుద్యోగ మార్చ్ తో మా సత్తా చూపాం. తెలంగాణ ప్రజల గుండెల్లో బీజేపీ ఉంది.



# సమయం ఆసన్నమైంది.. ఇక కురుక్షేత్రమే

(మొదటిపేజీ తరువాయి..)

అధికార మదంతో కొందరు విర్రవీగుతున్నారని, మీ అందరి మదిలో ఏముందో నాకర్థమైనదని అన్నారు. మీ నాయకుడి జండా ఏంటి, అజండా ఏమిటన్నారు. ఓ పార్టీలోకి పోతున్నామంటే విందులు చేసుకున్నారని అన్నారు. కానీ గత వారం నుండి తాగక పోయినా సోల్లుతున్నారని తెలిపారు. సోల్లుకబుర్లు, జోకుడు గాళ్ళు కూడా పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నరు... నా చిరునవ్వే నీకు సమాధానం... నా చిరునవ్వే నీకు రాజకీయ సమాది... కీ శే ఎన్టీఆర్ విగ్రహానికి దండా వేస్తే, శుద్ధి చెపిస్తావా... ఇదా నీ సంస్కృతి అని యద్దేవా చేశారు. ప్రజలే సమాధానం చెప్పే సమయం వచ్చిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కాదు, యావత్ రాష్ట్ర ప్రజల దృష్టి మొత్తం ఖమ్మం పై ఉంన్నారు. దీనంతటికీ స్ఫూర్తి నా ప్రజలేనని కుండబద్దలు కొట్టారు. యుద్ధం నేనొక్కడినే చేయలేను... మనందరం కలిసే యుద్ధం చేస్తాం... పదవే కావాలనుకుంటే, 2018 లొనే ఫిరాయించేవాడ్ని... గడిచిన నాలుగున్నారేళ్లు నాకు పదవి లేదనే ఆలోచనే రాలేదు...పార్లమెంట్ సభ్యుడిని అయితే నాకొక్కడికే పదవి ఉండేది... ఇంతమంది అభిమానం నాకు దక్కేది కాదు.. ఇక సమయం ఆసన్నమైంది... మరో 3 లేదా 4 రోజుల్లో నా నిర్ణయం ప్రకటిస్తానని తెలిపారు. కానీ రాష్ట్ర రాజకీయాలు కూడా విశ్లేషించాలని సూచించారు. తెలంగాణా వ్యాప్తంగా మరికొందరిని సమీకరించుకోవాలని, కల్వకుంట్ల కుటుంబ విముక్తిని ఎలా కలగించాలనే సమాలోచనలో పడ్డారుని తెలిపారు. ఖమ్మం నడిబొడ్డునే లక్షలాదిమంది తో పార్టీలో జాయిన్ అవుతానని, కనీవినీ ఎరుగని మీటింగ్ ను ఖమ్మంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. మనం చేరబోయే పార్టీ అగ్రనేతలు అందరూ ఖమ్మం వస్తారని తెలిపారు. ఓ నెలో, రెండు నెలల్లో ఇబ్బందులు ఉంటాయి... నన్నూ అనేక ఇబ్బందులు పెడుతున్నారు, పోలీసులు, అధికారులు కూడా గాలి ఎటు వీస్తుందో చూస్తున్నారని తెలిపారు.

# జై కాంగ్రెస్‌తో దద్దరిల్లిన పొంగులేటి శిబిరం

- అభిమానుల అభీష్టమే ఫైనల్
- ఏ పార్టీలో చేరేది హైదరాబాద్‌లో అధికారికంగా వెల్లడిస్తానన్న పొంగులేటి

ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

పొంగులేటి శిబిరం హాట్ టాఫిక్‌గా మారింది.. ఆయన క్యాంఫ్ కార్యలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించగా, పొంగులేటి మైక్ పట్టగానే కరెంట్ కట్ చేశారని, పేదలకు నినాదాలతో మారుమోగాయి. ప్రతి ఒక్కరు జై కాంగ్రెస్.. జైజై కాంగ్రెస్ అంటూ నినాదాలతో దద్దరేల్లేలా మొత్తుకున్నారు. దీంతో సమావేశం హాల్ ఒక్కసారిగా కాంగ్రెస్ మీటింగ్ తరహగా మారింది. ఎంపీ పొంగులేని శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఎస్ఆర్ కన్వష్ణ ఖమ్మంలో తన ప్రధాన అనుచరులతో సమావేశం అయ్యారు. జై కాంగ్రెస్ జై ,జై శీనన్న నినాదాలతో సమావేశం హాల్ దద్దరిల్లింది. ఆయన కూడా తన అనుచరులకు కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఇండికేషన్ ఇచ్చారు. 20 మందికి పైగా మాట్లాడారు .మాట్లాడిన వారంతా రాష్ట్ర ప్రభుత్వం తీరుపై నిప్పులు కురింంచారు. ఆయన ఖమ్మంలోనే పోటీ చేయాలనీ రఘునాథ పాలెం మండలం నుంచి వచ్చిన వారు కోరడం గమనార్హం . పొంగులేని ఏ పార్టీ లో చేరతారనేదాని దాదాపు తెరదించారు . ఇక ప్రకటించడమే తరువాయి అన్నట్లు చెప్పారు . రెండు మూడు రోజుల్లోనే హైద్రాబాద్ ప్రత్యేక మీడియా సమావేశం ఏర్పాటు తమ నిర్ణయాన్ని చేసి వెల్లడిస్తామని పొంగులేటి స్వయంగా వెల్లడించారు . శుక్రవారం ఖమ్మంలోని ఫంక్షన్ హాల్ లో తన ప్రధాన అనుచరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు . తనను గేలి చేసిన వాళ్ళు , చిన్న చూపు చూసినవాళ్లు ఉన్నారని ,కొందరు



వ్యక్తిగత విమర్శలకు దిగారని అయినప్పటికీ అన్నిటిని చిరునవ్వుతోనే స్వీకరించానని అన్నారు. ప్రజాభీష్టం మేరకే తన నిర్ణయం ఉంటుందని అభిమానుల హర్షద్వానాల మధ్య ప్రకటించారు. అన్న ఎప్పుడు నిర్ణయమని ఇంకా ఎప్పుడు ఎన్ని రోజులు అని అనేక మంది తనను అడిగారాని వారందరికీ త్వరలోనే అధికారికంగా శుభవార్త చెపుతామని అన్నారు. కొందరు తాను తీసుకొనే నిర్ణయం తప్పుడుదైతే ఇబ్బందులు ఉంటాయని జాగ్రత్తలు చెప్పారు . లక్షలాది మంది గుండె చప్పుడును అర్థం చేసుకున్నాను. వారు నడవమన్న బాటలో తప్పకుండ నడుస్తాను .మరికొన్ని రోజుల్లో నోట్లో స్వీట్ పెట్టబోతున్నాను మీ శీనన్న మీ ఆకాంక్షలమేరకే నడుస్తాడు అని గుర్తుంచుకోండి జై శీనన్న అనే నినాదాల మధ్య చెప్పారు. నా నిర్ణయం కొంత ఆలశ్యం అవుతుందని ఆందోళ చెందినవారు ఉన్నారు. అనేక మంది తన శ్రేయస్సు కోరి అనేక సలహాలు ఇచ్చారు. సూచనలు చేశారు .వారందరికీ ధన్యవాదాలు చెపుతున్నానని అన్నారు. సమావేశం అయిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. తాను ఏ పార్టీలో చేరేది హైదరాబాద్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి అధికారికంగా వెల్లడిస్తానని ప్రకటించారు. తనను నమ్ముకున్న అనుచరులు చెప్పినట్టే చేస్తానని వెల్లడించారు. బీఆర్ఎస్ కు వడ్డీతో సహా తిరిగిచ్చే సమయం వచ్చిందని ఆయన కామెంట్ చేశారు. తాను ఓ పార్టీలో చేరుతానని ఊహించిన బీఆర్ఎస్ స్థానిక నేతలు మందు పార్టీలు, పండుగ చేసుకున్నారని అన్నారు. కానీ, మారిన తన వ్యూహంతో వారికి ఇప్పుడు నిద్ర పట్టడం లేదన్నారు. తమది సుదీర్ఘ రాజకీయ చరిత్ర అన్నారు . వ్యక్తగత విమర్శలు చేశారు . అన్ని తమ మదిలో ఉన్నాయని వాటిని వడ్డీతో సహా చెల్లించే రోజులు ఎంతో దూరంలో లేవని గుర్తుంచుకోవాలని చురకలు అంటించారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పై తాను యుద్ధం ప్రకటించి ఐదు నెలలు అవుతోందన్నారు. తండ్రిలా భావించి పార్టీలో చేరితే కేసీఆర్ చేసిన అవమానాలు అన్ని విన్నీ కావని అయినప్పటికి అన్ని భరించి ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 లోకసభ ఎన్నికల్లో టికెట్ ఇవ్వక పోగ ,తర్వాత ఇస్తానన్న రాజ్యసభ కూడా ఇవ్వలేదని వాపోయారు. కనీసం కలిసి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకపోవడాన్ని ఆయన తప్పు పట్టారు. రాబోయే కురుక్షేత్రంలో తనను తట్టుకోలేమని, ఎన్నికల్లో మళ్లీ ప్రజా ప్రతినిధులు కాలేమని వారికీ భయం పట్టుకుందని అన్నారు. తండ్రిలా భావించిన కేసీఆర్ తనను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో ఎన్నోసార్లు అవమానించినా ఓర్చుకొని, సహనంతో ఉన్నానని చెప్పారు. ప్రజలను పట్టించుకోని కేసీఆర్ ప్రభుత్వాన్నిఒక్క పాతర కాదు రెండు పాతర్ లంతగా గొయ్యితీసి పెడతామని హెచ్చరించారు. సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున ప్రధాన అనుచరులు హాజరైయ్యారు . తర్వాత తన నివాసంలో వివిధ నియోజకవర్గాల ముఖ్య నేతలతో సమావేశమైన పొంగులేటి హైద్రాబాద్ వెళ్లి పోయారు ..

# లక్ష మందితో ఖమ్మంలో అమిత్ షా బహిరంగ సభ

మొదటి పేజీ తరువాయి..

లక్ష మందికి తగ్గకుండా జన సమీకరణ చేసేందుకు సిద్ధమయ్యారు. అందుకోసం బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తదితరులతో కలిసి స్థానిక సర్దార్ పటేల్ గ్రౌండ్ తోపాటు ఆ పక్కనే ఉన్న ఎస్ఆర్ అండ్ బీజీఎన్నార్ మైదానాలను పరిశీలించారు. తొలుత పటేల్ గ్రౌండ్ లో సభ నిర్వహిస్తున్నట్లు చెప్పినప్పటికీ ఆ తరువాత బీజీఎన్నార్ మైదానం పరిశీలించాక ఆ మైదానంలోనే సభ నిర్వహించేందుకు మొగ్గు చూపారు. అమిత్ షా మొదటిసారి ఖమ్మం వస్తున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున జనం తరలివచ్చే అవకాశం ఉందని భావిస్తున్న బండి సంజయ్ కుమార్ సువిశాలమైన ఎస్ఆర్ అండ్ బీజీఎన్నార్ మైదానంలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయా మైదానాల పరిశీలన సందర్భంగా అక్కడే పిల్లలతో కలిసి కాసేపు ఫుట్ బాల్ ఆడారు. అనంతరం నడుచుకుంటూ రోడ్డు వద్దకు వచ్చి స్థానిక సునీల్ కేఫ్ లో కార్యకర్తలతో కలిసి ఛాయ్ తాగారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే.... ఈనెల 15న సాయంత్రం 4 గంటలకు ఖమ్మం డిగ్రీ కాలేజీ స్టేడియంలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహించబోతున్నాం. సభ ఏర్పాట్లను పరిశీలించడానికే ఇక్కడికి వచ్చాం. అన్నింటికీ అనుకూలమైన మైదానం. ఎట్టి పరిస్థితుల్లోనూ లక్షకు తగ్గకుండా జన సమీకరణ చేస్తాం.



ఖమ్మంలో బీజేపీ సత్తా, దమ్ము చూపడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నాం. ఈరోజు జరిగిన సన్నాహక సమావేశంలో కార్యకర్తల జోష్ చూస్తే లక్ష మందిని మించి సభకు హాజరయ్యే అవకాశముంది. ఖమ్మం ప్రజలు బీజేపీని ఆశీర్వదించాలని కోరుతున్నా. దేశం కోసం, దేశ రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా జిల్లాకు వస్తున్న నేపథ్యంలో స్వచ్ఛందంగా తరలివచ్చి మద్దతు తెలపాలని కోరుతున్నా. బీజేపీ కార్యకర్తలంతా పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచారం చేయాలి. సభకు తీసుకురావాలి. జన సమీకరణపై రాష్ట్ర సీనియర్ నాయకులతో ఓ కమిటీని వేయబోతున్నాం. నిరుద్యోగ మార్చ్ ఏ విధంగా సక్సెస్ అయ్యిందో మీరంతా చూశారు... అమిత్ షా బహిరంగ సభను ఇతర జిల్లాల్లో నిర్వహించాలని ఒత్తిడి వస్తున్నప్పటికీ కష్టాల్లో ఉన్న ఖమ్మం ప్రజలకు ఆత్మవిశ్వాసం కలిగించడానికి, బీజేపీ దమ్మేందో చూపడానికే ఇక్కడ సభ నిర్వహించాలని నిర్ణయించాం. కార్యకర్తలు, యువత ప్రతి ఒక్కరూ తరలి రావాలని కోరుతున్నమన్నారు.

**బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు**

**మాట్లాడుతూ....**

బీజేపీ నాయకత్వం ఖమ్మం జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించింది. ఖమ్మం జిల్లాలో రాజకీయ చైతన్యం ఎక్కువ. ఈ జిల్లాలో బీజేపీ మినహా అన్ని రాజకీయ పార్టీలనుండి ప్రజా ప్రతినిధులు ఎన్నికయ్యారు. ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలు ఆలోచిస్తున్నారు. తెలంగాణలోని ఏ జిల్లాకు తక్కువ కాకుండా ఖమ్మంలో కాషాయ జెండా ఎగరేస్తామనే సంకేతాలు వెళ్లేలా సభను సక్సెస్ చేయాలి.

**తమిళనాడు సహ ఇంఛార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.....**

ఖమ్మం విశిష్టమైన, విలక్షణమైన జిల్లా. ఇక్కడికి అమిత్ షా రానున్న నేపథ్యంలో సభను సక్సెస్ చేయాలి. ఈ జిల్లాలో కమ్యూనిస్టులు పరిగ ఏరుకునే దుస్థితి. కాంగ్రెస్ నేతలది అమ్ముడుపోయే రకం. కమ్యూనిస్టు పార్టీల్లో ఒకాయన కేసు కోసం, ఇంకోకాయన సీటు కోసం కేసీఆర్ మోచేతి నీళ్లు తాగుతున్నారు. జిల్లాలోని కొందరు నేతలు అటు ఇటు ఊగిసలాడుతున్నారు. వీళ్లందరికీ స్పష్టమైన సంకేతాలు పంపేలా అమిత్ షా సభను విజయవంతం చేయాలి. బండి సంజయ్ పాదయాత్ర, నిరుద్యోగ స్ఫూర్తితో సభను దిగ్విజయవంతం చేయాలి. కొన్ని దుష్టశక్తులు, ఓ సెక్షన్ మీడియా బండి సంజయ్ పై దుష్ప్రచారం చేస్తున్నారు. ఇవేమీ పనిచేయవు. ఇది కురుక్షేత్రం. బండి సంజయ్ చిరుతపులి. దైవబలమున్న నేత. అమ్మవారి ఆశీస్సులతో విజయభేరీ మోగించడం సాధ్యం. 18 కోట్ల సభ్యత్వమున్న బీజేపీ కేసీఆర్ ఉడత ఊపులకు భయపడదు...ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, కిషాన్ మోర్చా కిషన్ రెడ్డి. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సున్నారావి, శ్యామ్ రాథోడ్ తదితరులు హాజరైయ్యారు.



# దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు..

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ తో కలిసి పాలేరు నియోజకవర్గం లో ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కలిసి ఎమ్మెల్సీ, అర్హులైన లబ్ధిదారులకు గొర్రెలను, కళ్యాణలక్ష్మీ-షాదీముబారక్ చెక్కులను,58,59 ఇంఢ్ల స్థలాల పట్టాలు, బీసీ బంధు-కుల వృత్తులకు చేయూత యూనిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ: ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో సృష్టించిన సంపదను రాష్ట్ర ప్రజలందరికీ పంపిణీ చేయాలనే లక్ష్యంతో వందలాది సంక్షేమ పథకాలు రూపొందించి, ముఖ్యమంత్రి కెసిఆర్ సాధ్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అభివృద్ధి కల్పిస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందని లబ్ధిదారులకు తెలిపారు.

**రాష్ట్ర ప్రగతికి సోపానం : తాతామధు**

తెలంగాణ రాష్ట్రానికి తెలంగాణ రాష్ట్ర ప్రగతికి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సారాధ్యమే శిరోధాయమని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో మరింత అభివృద్ధి సంక్షేమం దేశానికి దిక్సూచిగా అందాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ కి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని పాలేరు నియోజకవర్గ ప్రజలను ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కోరారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేయని వారు ప్రస్తుతం అధికారంలో ఉండి దేశ సంపదను ప్రైవేటీకరణ చేసే వ్యక్తులు తెలంగాణ రాష్ట్రాన్ని తిరిగి అంధకారంలో నెట్టి వేసేందుకు కుట్రలు పొందుతున్నారని, తెలంగాణ బిడ్డలంగా పాలేరు నియోజకవర్గ ప్రజలంతా చైతన్యవంతులుగా ఆలోచించి పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి వందలాది కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ సహకరిస్తున్న కేసీఆర్ గారికి అఖండ విజయాన్ని అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష జన నినాదమే ప్రజాగర్జన

**సబ్బండ వర్గాల సమీకరణే లక్ష్యం**

**సచ్చీలతతో కూడిన సిపిఐ ప్రజాపోరాటం**

**జోరుగా ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణ**

**మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

(ఖమ్మం ప్రతినిధి-విజయంన్యూస్):

లక్ష మంది జన నినాదమే ఈ నెల 11న కొత్తగూడెంలో జరగనున్న ప్రజాగర్జన బహిరంగ సభ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ బహిరంగ సభకు సబ్బండ వర్గాల సమీకరణే లక్ష్యంగా నెల రోజులుగా సిపిఐ శ్రేణులు పని చేస్తున్నాయని ఆయన తెలిపారు. శుక్రవారం ఖమ్మం సిపిఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకు రావడంతో సిపిఐ భవిష్యత్ కార్యాచరణకు సంబంధించి బహిరంగ సభలో దిశా నిర్దేశం చేయనున్నామని ఆయన తెలిపారు. ప్రజాపోరాటాలు, పార్టీ విస్తృతితో పాటు ఎన్నికలు కూడా పార్టీ కార్యక్రమంలో ఒక భాగమని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదేళ్ల బిజెపి పాలనపై నెల రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా మూడు వేల గ్రామాల్లో ప్రచారం చేయడంతో పాటు లక్ష మంది కార్యకర్తలను ఈ కార్యక్రమంలో పాలు పంచుకునేలా చేశామని, ప్రత్యక్షంగా, పరోక్షంగా కోటి మందికి సందేశాన్ని అందించామన్నారు. దేశికో బచావో - బిజెపికో హఠావో నినాదంతో పార్టీ విస్తృత కార్యక్రమం తీసుకోవడం ద్వారా ఆర్ఎస్ఎస్, బిజెపి మత భావజాలాన్ని నిలువరించ గలిగామన్నారు. దేశ వ్యాప్తంగా బిజెపికి గడ్డుకాలం ప్రారంభమైందని రామాలయం ఉన్న అయోధ్య మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ ఆరు స్థానాల్లో విజయం సాధించిందని రామాలయం ఉన్న ప్రాంతంలో కూడా సిపిఐ అభ్యర్థి కౌన్సిలర్గా గెలుపొందారని సాంబశివ రావు తెలిపారు. బిజెపి తొమ్మిదిన్నర ఏళ్లలో జాతీయ సంస్థలను విక్రయించడం, మత ప్రచారాన్ని చేయడం. ప్రైవేటీకరణను వేగవంతం చేయడం తప్ప సాధించింది ఏమి లేదన్నారు. బ్యాంకులు, రైల్వేలు, ఎల్బీసి సహ



ప్రధాన సంస్థలన్నింటిని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కూడా ప్రభుత్వ ఆధీనత స్థానే కాంట్రాక్టీకరణ పెరిగి పోయిందని బిజెపి ప్రైవేటీకరణ వైపు పరుగులు పెడుతుంటే రాష్ట్రంలో కాంట్రాక్టీకరణ జరుగుతుందన్నారు. ప్రజల పక్షాన సిపిఐ సచ్చీలతతో కూడిన ప్రజాపోరాటాలను నిర్వహిస్తుందని పార్టీ విస్తృతి కోసం విశేష కృషి జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ తమ కర్తవ్యాన్ని నెరవేరుస్తామన్నారు. డబ్బు రాజకీయాలకు కాలం చెల్లేరోజు రాక తప్పదని అన్ని రంగాలు అవినీతిమయమై దిగజారుడు తనం పెరుగు తుందని దీనిని నిలువరించక తప్పదన్నారు. దామాషా ప్రతిపాదికన ఎన్నికలు నిర్వహిం చాలని కూనంనేని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నాలుగు లక్షల ఎకరాలకు పోడు పట్టాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని కానీ అర్హులైన రైతుల స్వాధీనంలో ఉన్న భూమి ప్రకారం 11 లక్షల ఎకరాలకు పట్టాలు ఇవ్వాలని కూనంనేని డిమాండ్ చేశా రు. పింఛన్లు, డబుల్ బెడ్రూం ఇండ్లతో పాటు కాంట్రాక్ట్ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న శ్రమ దోపిడీని నిలువరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సొంత స్థలంలో ఇండ్లు నిర్మించుకునే వారికి రూ. 10 లక్షలు ఇవ్వాలని, సొంత స్థలాలు లేని వారికి నివాస స్థలాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉండటానికి ఇల్లు, చదువు, వైద్యం, పింఛన్ సౌకర్యం లక్ష్యాలుగా సిపిఐ పని చేస్తుందని కూనంనేని స్పష్టం చేశారు. కౌలు రైతులకు న్యాయం చేయాలని, భద్రత 1/3 కల్పించాలని ఆయన కోరారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా ఆది నుంచి పార్టీకి దన్నుగా నిలిచిందని అందుకే కొత్తగూడెంలో ప్రజాగర్జన సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవినీతిమయమైన పాలక పార్టీల వల్ల ప్రజలు విసిగిపోయారని కమ్యూనిస్టుల వైపు చూడక తప్పని రోజులు వస్తున్నాయని ఆయన తెలిపా రు. గత ఎన్నికల్లో 10 స్థానాల్లో ఎనిమిది స్థానాల్లో గెలుపుకు సిపిఐ కారణమని కమ్యూ నిస్టులను తక్కువగా చూపాలనుకునే వారు కు విమర్శలు చేస్తున్నారని ఆయన తెలిపారు, సిపిఐ ప్రజాపోరాటానికి సంపూర్ణ మద్దతు నివ్వాలని సాంబశివరావు కోరారు. సింగరేణి, రైతులు, ఉద్యోగ, కార్మిక వర్గాలు, దళితులు, గిరిజనుల సమీకరణ లక్ష్యంగా పని చేస్తున్నా మన్నారు. ఈ బహిరంగ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా, జాతీయ నాయ కులు నారాయణ, అజీజ్ పాషా, చాడ వెంకట రెడ్డి, పువ్వాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొ ంటారని కూనంనేని తెలిపారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.